## మధ్యాహ్నం భోజన పథక పంపిణీ పర్యవేక్షిస్తున్న హెచ్‌ఎం



**విస్సన్నపేట,జూలై 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 410 మంది విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వినియోగించుకున్నారని హెచ్‌ఎం రంగా శోభారాణి తెలియజేశారు. ఆకుకూరల పప్పు, వేయించిన ఎగ్, చిక్కి భోజనం తదితరాలను అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణలో సుచి శుభ్రతతో నిత్యం ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వటం జరుగుతుందన్నారు.

## రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి

### -మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి



**విస్సన్నపేట,జూలై 4 (వార్తాప్రభ) :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి ఆధ్వర్యంలో సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 18 97 సంవత్సరంలో జన్మించిన ఆయన బ్రిటీష్ పాలనలో వినూత్న సాయుధ పోరాటం జరిగిందన్నారు. 19 22 నుండి 19 24 వరకు అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో గిరిజన ప్రజల అసంతృప్తికి ప్రతిస్పందనగా రంప తిరుగుబాటు జరిగిందని చెప్పారు. ఆ తర్వాత కాలంలో గిరిజనులకు శిక్షణ ఇచ్చి స్వాతంత్రం సాధించేందుకు పోరాట యోధులుగా తయారు చేయడం జరిగింది అన్నారు. సీతారామరాజు బ్రిటిష్ వారిపై పోరాటానికి ఆయన తీసుకున్న నిర్ణయాలు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సైతం గడగడలాడించినట్లు మనకు చరిత్ర చెప్పుతోందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగ



**తిరువూరు,జూలై 4 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణం బెజవాడ బొబ్బిలి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి తెలుగు రాష్ట్రాల ఆరాధ్య దైవం స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు జై బావి సెంటర్లో గల రంగా రాధా మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొలిక్కిపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు వంగవీటి రంగ అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కొలికిపూడి ఒకరికొకరు కేకు తినిపించుకొని రంగా గారి జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జూలై 4వ తారీఖు అమెరికాకి స్వాతంత్రం వచ్చిన రోజు స్వాతంత్ర పోరాట విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పుట్టినరోజు బడుగు బలహీన వర్గాల కొరకు ఉదయించిన సూర్యుడు వంగవీటి రంగా గారి పుట్టినరోజు ఆయన చనిపోయి మూడున్నర దశాబ్దాలు అవుతున్న పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు నిజంగా ఆయన చనిపోయింది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం వంగవీటి రంగా గెలిచింది కార్పొరేటర్ గా ఒక్కసారే అది చూసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు పిలిచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు ఎంత కాలం జీవించాము కాదు ఎంతకాలం పదవులు చేశాము కాదు ప్రజల కొరకు ఏమి చేసాము అన్నది ముఖ్యం ఆయన ప్రజల కొరకు బతికాడు ప్రజల కొరకు చనిపోయాడు ప్రజల్లో జీవించి ఉన్నాడు ఈ సెంటర్ జై బాబి సెంటర్ కాదు ఇకనుండి స్వర్గయ వంగవీటి రంగా సెంటర్ గా నామకరణ చేసుకుందాం అని ఎమ్మెల్యే తెలిపారు

## కూటమి ప్రభుత్వం కాదు విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిన ప్రభుత్వం




**తిరువూరు,జూలై 4 (వార్తాప్రభ) :** తిరువూరు రాష్ట్రంలో విద్యావిధానాన్ని కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని వైసీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ విమర్శించారు. ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించడం తగదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. జడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నవీన్, రేగళ్ల మోహన్ రెడ్డి, జాకీర్, సురేష్, రామారావు, వేణు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ దాడి లో పట్టుబడిన గంజాయి



**పెడన,జూలై 4 (వార్తాప్రభ) :** ఎక్సైజ్ & ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ చౌదరి ఆదేశాల మేరకు పలువురు అధికారులు ఈ దాడి చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఉల్లింగిపాలెం నుంచి అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు అధికారులు దాడి చేసి 3.62 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండు సెల్ ఫోన్స్ ఒక బైకు ను కూడా స్వాధీనం చేసుకుని ఇందుకు బాధ్యులైన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎవరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మచిలీపట్నం వారికి అప్పగించారు. ఈ దాడిలో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ సబ్ ఇన్స్పెక్టర్ రామ శేషయ్య సిబ్బంది వసంత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# హైమావతి ని హత్య చేసిన ముద్దాయిలను అరెస్టు చేశాం

● టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ తో హత్య కేసును త్వరిత గతిన చేదించగలిగాం ● విలేకరుల సమావేశంలో ఏసీపీ వై ప్రసాద్ రావు

**జి.కొండూరు,జూలై 4 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామంలో జులై 1వ తేదీ న ఉమ్మడి హైమావతి (65) అనే వృద్ధురాలిని హత్య చేసిన ఇద్దరు ముద్దాయిలను మైలవరంలోని తిరువూరు రోడ్డులో అరెస్టు చేశామని మైలవరం ఏసీపీ వై.ప్రసాద్ రావు వెల్లడించారు.జి.కొండూరు పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ముద్దాయిలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రసాద్ రావు మాట్లాడుతూ సురక్ష 360ళీ (డిగ్రీలు)లో భాగంగా టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ ద్వారా హత్య కేసును నాలుగు రోజుల్లోనే చేదించామని తెలిపారు.మృతురాలు హైమావతి భర్త ఉమ్మడి చలపతిరావు ఇచ్చిన ఫిర్యాదు లో కుటుంబ ఆస్తుల వివాదాల నేపథ్యం లో తన మనవడు ఉమ్మడి వేణుగోపాల్ (24) పై అనుమానం వ్యక్తం చేశారు.కుటుంబ ఆస్తులు 2.5 ఎకరాల మామిడి తోట, 1.35 ఎకరాలక వరి పొలం, 40 సెంట్లు ఇంటి స్థలం,మరియు ఒక డాబా ఇల్లు పంచుకోవడంలో వచ్చిన విభేదాల కారణంగా మృతురాలిని వేధిస్తూ ఉండేవారని చలపతిరావు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఏ సీ పీ తెలిపారు. జి కొండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ కుమార్, సిబ్బంది మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టిన టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ మరియు ముద్దాయిలు ప్రయాణించిన మార్గాల్లో ఇటీవల ఏర్పాటు చేసిన సురక్ష 360ళీ లో భాగంగా సీసీ కెమెరా ఫుటేజీలను సేకరించి విశ్లేషించడం ద్వారా నిందితుల కదలికల ను స్పష్టంగా గుర్తించడం జరిగిందన్నారు.సీసీటీవీ ఫుటేజ్ లో లభించిన ముద్దాయి వాడిన మోటార్ సైకిల్, వారి దుస్తులు, బాడీ లాంగ్వేజి లు కీలకంగా దర్యాప్తుకి ఉపయోగపడ్డాయన్నారు. పరిశోధనలో భాగంగా మృతురాలి మనవడు ఉమ్మడి వేణుగోపాల్ ఏ-1 ముద్దాయి అతని మిత్రుడు ఆకుల గోపి ని ఏ-2 ముద్దాయి కంచికచర్ల మండలం, పరిటాల గ్రామం అను వారిని 2025 జులై 4వ తేదీ ఉదయం మైలవరం శివారులోని తిరువూరు రోడ్డులోని దర్గా సమీపం లో మైలవరం సిఐ బృందం అరెస్టు చేసినట్లు ప్రసాద్ రావు తెలిపారు.హత్యకు ఉపయోగించిన వెదురు బొంగు పెట్రోల్ వంటి వస్తువులను ఎక్కడ ఎలా వాడినారో తెలియజేశారని పేర్కొన్నారు.






**ఆస్తి పంచలేదన్న కోపంతోనే హత్య చేశాడు:** మృతురాలు ఉమ్మడి హైమావతి,ఉమ్మడి చలపతిరావు దంపతులకి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.అయితే చిన్న కుమార్తె ఉమ్మడి లీలా అనారోగ్యంతో మృతి చెందగా,పెద్ద కుమారుడు ఉమ్మడి శివ సత్యేంద్ర కుమార్ వివాహం అనంతరం ఆస్తి వివాదాలతో ఇంటి నుంచి వెళ్లిపోయి కంచికచర్ల మండల పరిధిలోని పరిటాలలో నివాసం ఉంటున్నారు.పెద్ద కుమార్తె అరుణ కూతురైన అనితని చిన్న కుమారుడు ఉమ్మడి శివ సత్యేంద్ర ప్రసాద్ కి ఇచ్చి వివాహం చేయగా వీరికి ఒక కుమారుడు పుట్టిన తర్వాత అనారోగ్యంతో శివ సత్యేంద్రప్రసాద్ మృతి చెందాడు.అప్పటి నుంచి చిన్నకుమారుడి భార్య అనిత కుమారుడితో కలిసి హైమావతి, చలపతి రావు వద్దనే చెవుటూరు గ్రామంలో ఉంటోంది.ఈ క్రమంలో చలపతిరావు, ఉమ్మడి హైమావతిల పేరుతో ఉన్న 1.30ఎకరాల వ్యవసాయ భూమి, 30సెంట్ల ఇళ్ల స్థలంతో పాటు గతంలో వ్యవసాయ భూమి విక్రయించగా వచ్చిన డబ్బులు మొత్తం కూడా పంచ కుండా చిన్నకొడుకు భార్య, మనవరాలైన అనితకే ఇస్తున్నాడనే కోపంతో పెద్ద కుమారుడు శివ సత్యేంద్ర కుమార్ కొడుకు వేణుగోపాలరావు నాయనమ్మ, తాతయ్యలపై కక్ష పెంచుకున్నాడు.తన తండ్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి లేవలేని స్థితిలో ఉండగా ఆస్పత్రి ఖర్చులతో అప్పుల పాలైనప్పటికీ ఆస్తి పంచడం లేదనే కోపంతోనే హైమావతి ని హత్య చేసినట్లు నిందితుడు వేణుగోపాలరావు పోలీసుల విచారణ లో ఒప్పుకున్నాడని ఏసీపీ వెల్లడించారు.ఈ కేసు ను సమర్థవంతంగా త్వరితగతిన ఛేదించిన సీఐ దాడి చంద్రశేఖర్, స్థానిక ఎస్సై కె.సతీష్ కుమార్ జి.కొండూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.ఈ కేసులో ప్రతిభ చూపిన పోలీస్ కానిస్టేబుల్ లకు ఏసీబీ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి



**తిరువూరు,జూలై 4 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతి కార్యక్రమం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొద్దు ప్రకాష్ రావు మాట్లాడుతూ స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారు ఆర్థిక మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 16 సార్లు బడ్జెట్ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అదేవిధంగా ఆయన మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా సమర్థవంతంగా పరిపాలన చేసి పరిపాలన దక్షుడు అనిపించుకున్నారని ఆయన చట్టసభల్లో మాట్లాడే తీరు అందర్నీ ఆకట్టుకునేదని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోశయ్య గారు ఆయన చేసిన సేవలను గుర్చి కొనియాడుతూ ఆయనకు ఘనమైన నివాళులర్పిస్తూ రోశయ్య గారితో పాటుగా మన దేశ మాజీ ప్రధాని గుల్జారి లాల్ నందా జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించి నారు. అదేవిధంగా దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జయంతిని పురస్కరించుకొని ఆయనను స్మరించుకుంటూ ఆయనకు ఘనమైన నివాళులు అర్పించి, అదేవిధంగా పేద,బడుగు, బలహీన అట్టడుగు వర్గాల కోసం నిత్యం పోరాటం చేసి ఆ పేదల కోసం చేసే పోరాటంలోనే తన ప్రాణాలను సైతం వదిలిన మాజీ ఎమ్మెల్యే ప్రముఖ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా గారి 78వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళులర్పిస్తూ, జాతీయ జెండా రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య గారి వర్ధంతిని పురస్కరించుకొని వారిని స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్, తిరువూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీవన్ బాబు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజా కృష్ణ మోహన్, కేవల్ రావు, ఇచ్చాడ జగన్నాథరావు,ఓబీసీ సెల్ నాయకులు జీడిమల్ల వెంకటేశ్వరావు,గంధం శ్రీనివాసరావు,వేములపల్లి అనురాధ, రామిశెట్టి శ్రీనివాసరావు, చావల రంగ తదితరులు పాల్గొన్నారు.

## మొగ్గయ్య కాలనీ లో సుపరిపాలనలో తొలి అడుగు



**పెడన,జూలై 4 (వార్తాప్రభ) :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. పెడన పట్టణం 9వ వార్డు మొగ్గయ్య కాలనీ నుంచి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా కాగిత కృష్ణప్రసాద్ స్థానిక ప్రజల తో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న కరెంట్ సరఫరా సమస్యను త్వరలోనే పరిష్కారం కానుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్( హన్ను ) పట్టణటీడీపీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య మాజీ కౌన్సిలర్ యర్రా రాజా యక్కల బసవ జలదుల ఏడుకొండలు వెలిగట్ల ప్రసాద్ బొడ్డు తాతయ్య శ్రీహరి కార్యకర్తలు అధికారులు యూనిట్ బూత్ ఇన్చార్జులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య!

### -ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి



**పెడన,జూలై 4 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య భజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వర ప్రసాదరావు తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అనేక మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని డా. కొల్లూరి అన్నారు. నేటి రాజకీయ యువ నాయకులు రోశయ్య గారి ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వర ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు బోదినపల్లి శ్యాం ప్రసాద్ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద ఆలపాటి లక్ష్మి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు కోశాధికారి పొన్నూరు అపర్ణ పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వంకదారు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని జన్మదిన వేడుకలు..





**హనుమాన్ జంక్షన్,జూలై 4 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు 59 వ జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండి క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో వికలాంగ బాలలు,అనాధ బాలల మధ్య శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తనకు బోకేలు అందించిన ఆశాజ్యోతి లోని చిన్నారులైన ఇద్దరు అనాధ పిల్లలు 4 సంవత్సరాల శ్రీనిధి ని 7 సంవత్సరాల పూర్విక ను ఎత్తుకొని దగ్గరకు తీసుకొని ముద్దాడి దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు P4 స్ఫూర్తితో ఇద్దరు అనాధ బాలికలను దత్తత తీసుకొని వారి బాధ్యతను స్వీకరిస్తున్నట్లు చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు ను ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు మాధవీ లత, వెంకటస్వామి చలసాని కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపం లోను వీరవల్లి విజయా డెయిరీ కామధేను లోనూ చైర్మన్ చలసాని ఆంజనేయులు జన్మదిన వేడుకలు అభిమానులు, మిత్రులు,పాల సొసైటీ అధ్యక్షులు,పాల ఉత్పత్తి దారులు,యూనియన్ సిబ్బంది,ఉద్యోగులు, పాత్రికేయుల మధ్య ఘనంగా జరిగింది.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,జూలై 4 (వార్తాప్రభ) :** మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ అల్లూరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ అల్లూరి పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లు గ్రామంలో1897జులై4 న జన్మించారని,బాల్యం లో విద్య పట్ల మక్కువ చూపించే వారని,వివిధ విద్యాలయాలలో విద్యనభ్యసించి,బ్రిటీష్ వారి దమన నీతి నీ నిరసిస్తూ తొలుతగా1922-1924 మధ్య జరిగిన రాంపా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడని,ఆపై గిరిజన ప్రజలు బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేశారనీ అన్నారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మిన వ్యక్తి అల్లూరి.కడవరకూ తనను నమ్ముకున్న గిరిజనుల కొరకు ,వారి అభ్యున్నతి కొరకు ప్రాణాలను సైతం త్యాగంచేసిన గొప్ప పోరాట యోధుడు అని ఆయన కొనియాడారు.ఈ కార్య క్రమంలో ఇంచార్జి హెచ్ ఎం ఎన్ యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మినీ ట్రాన్స్ పోర్ట్ లారీని ఢీ కొట్టిన టీఎస్ ఆర్టీసీ బస్సు



**జి.కొండూరు,జూలై 4 (వార్తాప్రభ) :** ఎదురుగా వస్తున్న మినీ ట్రాన్స్ పోర్ట్ లారీని టీఎస్ ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది.ఈప్రమాదం లో ముగ్గురు వ్యక్తులు గాయపడిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామ శివారు 30వ జాతీయ రహదారి బైపాస్ పై శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం నుంచి విజయవాడ వెళుతున్న టిజి ఆర్టీసీ బస్సు విజయవాడ నుంచి మైలవరం వైపు వస్తున్న మినీ ట్రాన్స్ పోర్ట్ లారీని ఢీ కొట్టింది. దీంతో లారీ, బస్సు ముందు భాగాలు దెబ్బతిన్నా యి. బస్సు డ్రైవర్ కాలు విరిగింది, లారీ డ్రైవర్ కి, క్యాబిన్ లోనే కూర్చున్న మరో వ్యక్తికి గాయాలు అయ్యాయని పోలీస్ వెల్లడించారు.అయితే బస్సులో ఉన్న సుమారు 19 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.బస్సు డ్రైవర్ 108 వాహనంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,లారీ డ్రైవర్, మరో వ్యక్తిని విజయవాడ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిపిఐ ఏలూరు జిల్లా 2వ మహాసభలు జయప్రదం చేయండి

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

**ఏలూరు, జూలై 4 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి సమావేశం బళ్ల కనకదుర్గారావు అధ్యక్షతన ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది.ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళ వార్షికోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో సంస్థాగతమైన మహాసభలు నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. రేపటి నుంచి మూడు రోజులు పాటు చింతలపూడి మండలంలో జరిగే ఏలూరు జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్ సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్ అడ్డగర్ల లక్ష్మీ ఇందిరాలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా రెండో మహాసభలు జయప్రదానికి ఏలూరు నుండి అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు,కార్మిక సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని చింతలపూడిలో జరిగే ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొల్లూరి సుధారాణి,గొర్లి స్వాతి, ఎంఏ హకీం,కొండేటి రాంబాబు, కొంపల్లి కృష్ణమాచార్యులు, కాటూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ బాబు

**హనుమాన్ జంక్షన్,జూలై 4 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శుక్రవారం ఉదయం సామూహిక వేంకటేశ్వర స్వామి వారి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రి అందించి ఈ పూజా కార్యక్రమాలు నిర్వహింప చేస్తున్నారు. ఈ వ్రతాలను దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని ముందుగా ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ బాబు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



ప్రధాన అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు కు అందించారు.

## ఆత్మీయతతో ప్రజలకు సేవ చేసిన మహానేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా

**-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట జులై 4 (వార్తప్రభ)**స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ కాపు నాయకులు ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూవంగవీటి మోహనరంగా ఆత్మీయతతో ప్రజలకు సేవ చేసిన మహానేత. సామాజిక న్యాయం కోసం ఆయన పోరాటం స్ఫూర్తిదాయకం. అన్యాయాన్ని తట్టుకోలేని ఆత్మవిశ్వాసం, పేదల కోసం పాటుపడిన జీవితమంతా యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. రంగా ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడం మనందరి బాధ్యత. ఆయన చూపిన మార్గంలో వంగవీటి రాధాబాబు ప్రజాసేవను కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాపు నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్స్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై, 4 (వార్తప్రభ)**మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , శ్రీరాం చిన్నబాబు పాల్గొని రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. కొణిజేటి రోశయ్య రాజకీయాల్లో నైతికతకు నిలువెత్తు ఉదాహరణ. ఆయన పరిపాలనలో సరళత, ఆర్థిక పరిపూర్ణత, ప్రజాపాలనలో వినయశీలత ఎంతో ప్రశంసనీయమైనవి. ఆయన విధానాలు, ప్రజల పట్ల చూపిన అనురాగం ప్రతి ప్రజాప్రతినిధికి ప్రేరణలాయకమైనవి. మనం కూడా ఆయన సాధనలను, విలువలను అనుసరించి ప్రజాసేవలో నిబద్ధత కనబరచాలి" అని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## వీరత్వం, త్యాగం, దేశభక్తి అని చెప్పగానే గుర్తుకు వచ్చేది అల్లూరి సీతారామరాజు- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 4 (వార్తప్రభ )** అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ వీరత్వం, త్యాగం, దేశభక్తి అని చెప్పగానే గుర్తుకు వచ్చేది అల్లూరి సీతారామరాజు వ్యక్తిత్వం. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తుళ్లతుళ్లాడించిన ఆయన పోరాటం ప్రతి భారతీయుని గర్వించాల్సిన అంశం. అల్లూరి చూపిన ధైర్యం, నాయకత్వం ఈనాటి యువతకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలి. అల్లూరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి, స్వతంత్రత కోసం ఆయన వేసిన పాదచిహ్నాల్లో నడవాలి. అని అన్నారు. అలాగే, ఇప్పటి తరానికి సీతారామరాజు జీవితం ఒక పాఠశాల. యువతరం ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది దేశం కోసం,సమాజం కోసం సేవ చేసేందుకు ముందుకు రావాలి. అది నిజమైన నివాళి" అని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్ నకిరేకంటి వెంకట్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ అన్వర్, బాబ్జి, గాలం శ్రీను, గింజుపల్లి కృష్ణ షేక్ అక్బర్, షేక్ ఖాసిం, గుమ్మ వెంకటేష్, మాతంగి దావీదు, మద్దుల ఉమా, పాటిబండ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జూలై 5న బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా రాంచందర్ రావు బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్, జులై 4 (వార్తప్రభ )** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ రాంచందర్ రావు ఎన్నికైన తర్వాత జూలై 5 తేదీన బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారు. మొదటగా జులై 5 తేదీ ఉదయం 9 గంటలకు అసెంబ్లీ దగ్గర్లో ఉన్న గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తారు. తర్వాత ఉదయం 10 గంటలకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, బిజెపి రాష్ట్ర పదాధికారులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారు. అనంతరం 11 గంటలకు భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు

# అభాగ్యులకు సీఎం సహాయనిధి గొప్ప వరం

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జులై 4 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ జాఫర్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పిఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్,మారేళ్ల శ్రీనివాస్,హరి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

**మానవతరహా సంభాషణలు మరియు స్క్రీన్-రహిత పరస్పర చర్చలను అందించే రీతిలో .....**

# విప్లవాత్మక బ్రెయిన్స్ తో ఏఐ బడ్స్ ను విడుదల చేసిన "మివి'




'**హైదరాబాద్ జులై 4 వార్తా ప్రభ ప్రతినిధి** భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి, ప్రపంచ సాంకేతికతలో ఒక పురోగతిని ప్రకటిస్తూ - మివి ఏఐ బడ్స్ ను విడుదల చేసింది. ఇది భావోద్వేగపరంగా తెలివైన ఏఐ ప్లాట్‌ఫామ్‌తో లీనమయ్యే ఆడియోను మిళితం చేస్తోంది. పూర్తిగా భారతదేశంలో రూపొందించబడిన మరియు అభివృద్ధి చేయబడిన ఏఐ బడ్స్ స్క్రీన్-రహిత, సహజ సంభాషణ అనుభవాన్ని అందించటమే కాదు , వినియోగదారులు సాంకేతికతతో సంభాషించే విధానాన్ని కూడా పునర్నిర్వచిస్తోంది. సాంప్రదాయ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల మాదిరిగా కాకుండా, మివి ఏఐ మానవ సహచరుడిలా భావించేలా రూపొందించబడింది. జ్ఞాపకశక్తి, సందర్భ-అవగాహన మరియు వ్యక్తిగతీకరించిన సంభాషణల పునాదిపై నిర్మించబడిన మివి ఏఐ ప్రతి సంభాషణతో అభివృద్ధి చెందుతుంది. ఈ సంభాషణలు ఉద్యోగ ఆఫర్ గురించి చర్చించడం నుండి ఇంట్లో పిజ్జా తయారు చేయడం వరకు ఉంటాయి. ఏఐ ఎనిమిది భారతీయ భాషలలో-హిందీ, తమిళం, తెలుగు, బెంగాలీ, మరాఠీ, కన్నడ, మలయాళం మరియు గుజరాతీ - ఎటువంటి సెట్టింగ్‌లను మార్చకుండా అర్థం చేసుకుంటుంది మరియు ప్రతిస్పందిస్తుంది. మివి సహ వ్యవస్థాపకు లు మరియు సిఎంఓ మిధుల దేవభక్తుని మాట్లాడుతూలి మివి ఏఐ తో, మేము కేవలం ఒక ఉత్పత్తిని ప్రారంభించడం లేదు. మానవ-ఏఐ సంభాషణ యొక్క తదుపరి యుగాన్ని మేము నిర్వచిస్తున్నాము. ఇది భారతదేశం యొక్క ఏఐ క్షణం. ప్రపంచం కోసం భారతదేశం నిర్మించిన ప్రపంచ స్థాయి ఆవిష్కరణ. మా ఏఐ బడ్స్ కేవలం తెలివైనవి కాదు. అవి సహజమైనవి, సున్నితమైనవి మరియు మానవ తరహాలో ఉంటాయి. ఇది ఒక ఉత్పత్తి కంటే ఎక్కువబీ ఇది కనెక్ట్ అవ్వడానికి ఒక కొత్త మార్గానికి నాంది. ఈ విప్లవానికి నాయకత్వం వహించడం మాకు సంతోషంగా వుంది " అని అన్నారు. ఆమె మరింతగా చెబుతూ "జాతీయ స్థాయిలో ఏఐ అభివృద్ధికి రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కట్టుబడిన మివి యొక్క ఆవిష్కరణ, భారతదేశాన్ని ప్రపంచ ఏఐ రేసులో సరైన ఆటగాడిగా నిలబెట్టింది.." అని అన్నారు.

**ఈ ఏఐ బడ్స్ ప్రధాన ఆకర్షణలు :-**డిజైన్ - ఏఐ బడ్స్ హవర్ గ్లాస్-ప్రేరేపిత డిజైన్‌ను పరిచయం చేసింది, చెవి యొక్క సహజ వంపుకు సరిపోయేలా ఉంటుంది. రోజంతా సౌకర్యాన్ని అందిస్తోంది. మివి ఏఐ - ఒక సాధారణ మేల్కొలుపు పదం- "హాయ్ మివి" అనడంతో గొప్ప, సందర్భోచిత సంభాషణలను ప్రారంభించవచ్చు. మివి ఏఐ అనేక అవతార్‌లచే శక్తిని పొందుతుంది. వీటిలో డొమైన్ నిర్దిష్టమైన గురు అవతార్ , ఇంటర్వ్యూయర్ అవతార్ , చెఫ్ అవతార్ , వెల్‌నెస్ కోచ్ అవతార్ , న్యూస్ రిపోర్టర్ అవతార్ వంటివి ఉంటాయి. సాటిలేని ఆడియో టెక్నాలజీ కలిగిన ఈ ఏఐ బడ్స్ సహజమైన సాంకేతికంగా అత్యున్నత ఫీచర్లను కలిగి ఉంది. ఇది 40 గంటల బ్యాటరీ జీవితం కలిగి ఉంది. మివి ఏఐ యాప్ %-% మీ చేతుల్లో పూర్తి నియంత్రణ. గూగుల్ ప్లే స్టోర్ లో ప్రత్యేకంగా అందుబాటులో వుంది. వినియోగదారులను వారి వ్యక్తిగతీకరించిన ఏఐ అసిస్టెంట్‌కు దగ్గరగా తీసుకువస్తుంది. ఇది రూ. 6999 కు ప్రత్యేకంగా ఫ్లిప్కార్ట్ మరియు mivi.in లలో లభిస్తుంది.

# వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన నారాయణ స్కూల్ విద్యార్థులు




**కూకట్‌పల్లి,జూన్ 4(వార్తాప్రభ):**మాధవరం కాలనీలో నారాయణ స్కూల్ పిల్లలతో గో గ్రీన్, సేవ్ ట్రీ , సేవ్ వాటర్ అంటూ స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ,భవిష్యత్తులో మాస్కు, ఆక్సిజన్ ఎప్పటికీ పెట్టుకునే రోజులు రాకూడదంటే మన తక్షణ కర్తవ్యం వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలను నాటి సంరక్షించుకోవడమే అని వివేకానంద నగర్ నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత అన్నారు. స్కూలు స్థాయి నుండి పిల్లల్లో అవేర్నెస్ తేవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారూ... ఈ కార్యక్రమంలో ఏజీఎం వేణు గోపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపల్స్ కవిత,లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో సుపరిపాలనకు తొలి అడుగు



**జి.కొండూరు జూన్ 4(వార్తాప్రభ):**సీఎం నారా చంద్రబాబు నాయుడు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా మండల పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలుమండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి పర్యటించారు. గ్రామంలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడినాక సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుండటం గురించి ప్రజలకు వివరించారు. తల్లికి వందనం మరియు రాబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకుని సూపర్ సిక్స్ అమలు దిశగా పరుగులు పెడుతున్న కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), లంక రామకృష్ణ వర ప్రసాద్, మైలవరం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కేసరి వెంకటేశ్వర రెడ్డి, కుప్పిరెడ్డి పుల్లారెడ్డి, పత్తిపాటి ప్రసాద్, కృష్ణారెడ్డి ,కాజా మధుసూదన్ రెడ్డి ,ఈజికియ తదితర,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీటీడీ చీఫ్ ఆడిడ్ ఆఫీసర్ గా మంగళగిరి వాసి అందె వెంకటేశ్వరావు నియామకం



**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్**

**మంగళగిరి:జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** మంగళగిరికి చెందిన అందె వెంకటేశ్వరావు ను టీటీడీ చీఫ్ ఆడిట్ అధికారిగా నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పేద చేనేత కార్మిక కుటుంబంలో జన్మించిన వెంకటేశ్వరరావు చిన్నతనం నుంచి మగ్గం నేస్తూ ఉన్నత విద్యను అభ్యసించారు. తన ప్రతిభతో 1996లో గ్రూప్ -1 సాధించారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్ మెంట్ జాయింట్ డైరెక్టర్ హోదాలో ఉన్న ఆయనను ప్రభుత్వం టీటీడీ చీఫ్ ఆడిట్ ఆఫీసర్ గా నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అందె వెంకటేశ్వరావు ను టీటీడీ చీఫ్ ఆడిట్ అధికారిగా నియమించడం పట్ల నగరానికి చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ వాహనాలతో**

## బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 4 (వార్తాప్రభ) :** హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ,పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యతిధిగా విచేస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై 3వేల మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు.

## వంగవీటి మోహన రంగా జయంతి వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



**నిజాంపేట్ జులై 4 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో శుక్రవారం వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్, లచ్చిబాబు, జైరాం, రంజిత్, శివ, నాగరాజు, కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 13 పొలిటికల్ పార్టీలకు ఈసీ షాక్..

**వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసులు**




**హైదరాబాద్, జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది గత ఆరు సంవత్సరాలుగా ఏ ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితాల నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మీ పార్టీల పేరును రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలంటూతెలంగాణలోని 13 పొలిటికల్ పార్టీలకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఈ 13 పార్టీలకు నోటీసులు ఇవ్వాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు సంబంధింత పార్టీని జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీ లోపు సమర్పించాలని ఆదేశించింది. జిల్లా అధికారుల నుంచి వచ్చే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

**నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు:** 1.తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (పార్టీ కార్యాలయం ఉన్న జిల్లా హన్మకొండ) 2.ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్) 3.జాగో పార్టీ (హైదరాబాద్) 4.నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్) 5.తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్) 6.తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్) 7.యువ పార్టీ (హైదరాబాద్) 8.బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-ఫూలే) (మేడ్చల్ మల్కాజిగిరి) 9.తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి) 10.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ(రంగారెడ్డి)11.జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)12.యువ తెలంగాణ పార్టీ(రంగారెడ్డి)13.తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్

# ఎడిటోరియల్

## ఎమ్మెల్యేలతో పవన్ భేటీ ఎపుడు ?

ఏపీలో 2024 సార్వత్రిక ఎన్నికలు జనసేనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం అని చెప్పాల్సి ఉంది. అంతే కాదు ఏపీ రాజకీయ చరిత్ర పుటలలో జనసేన ఘన విజయానికి ఒక ప్రత్యేక స్థానం పేజీ కూడా కచ్చితంగా ఉంటాయి. పోటీ చేసిన 21 సీట్లలోనూ జనసేన ఘన విజయం సాధించింది. అంటే సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ అన్న మాట. ఆ విధంగా అత్యద్భుతమైన విజయం సాధించుకున్న తరువాత ఏడాది కాలం ఇట్టే నడచిపోయింది.జనసేన ఎమ్మెల్యేలలో పవన్ తో కలిపి ముగ్గురికి మంత్రి పదవులు దక్కాయి. ఇక జనసేనలో కొందరు కీలక నేతలకు నామినేటెడ్ పదవులు కూడా లభించాయి. కూటమి పాలన ఇటీవలనే సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో అమరావతిలో భారీ బహిరంగ సభను జరుపుకుంది. ఆ సభకు పవన్ కళ్యాణ్ సైతం హాజరై ఫైర్ తో కూడిన స్పీచ్ ని ఇచ్చారుఅంతా బాగానే ఉంది కానీ జనసేన ఎమ్మెల్యేలతో పవన్ భేటీ ఎపుడు అన్న ప్రశ్న వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ ఇపుడు ప్రతిపక్షంలో లేరు. అధికారంలో ఉన్నారు. జనసేన కూటమిలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఆయన ఉప ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తరువాత స్థానంలో ఉన్నారు. అయితే జనసేన ఎమ్మెల్యేలు పనితీరు ఎలా ఉంది. నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితి ఏమిటి జనాలకు చేరువలో ఎమ్మెల్యేలు ఉంటున్నారా తమకు ఉన్న అధికార పరిధిలో సమస్యలు పరిష్కరిస్తున్నారా ఇత్యాది వాటి మీద ఒక మధింపు చేయాలంటే సమగ్రమైన సమీక్షా సమావేశం ఆరు నెలలకో లేక ఏడాదికో ఒకసారి అయినా పవన్ నిర్వహించాలి కదా అని అంటున్నారు.తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎంతమంది అధినేతను కలిసే అవకాశం ఈ ఏడాదిలో దక్కించుకున్నారు అన్నది కూడా ఒక ప్రశ్నగా ఉంది. పవన్ ముఖ్య నాయకులతోనే భేటీ అవుతారు. వారు అందించిన సమాచారంతోనే ముందుకు సాగుతారు అని అంటున్నారు. అయితే తాను కాకుండా 20 మంది ఎమ్మెల్యేలు అంటే ఒక బిగ్ నంబర్. వారు పార్టీకి అసలైన వారధులు సారధులు. వారే పార్టీ రధానికి చక్రాలు. వారితో సమావేశాలు నిర్వహిస్తేనే కదా గ్రౌండ్ లెవెల్ రియాలిటీ తెలుస్తుంది అని అంటున్నారుఅంతే కాదు టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్ని పనులు ఉన్నా ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్ లో అయినా లేదా టెలి కాన్ఫరెన్స్ లో అయినా కనెక్ట్ అవుతారు. తాజాగా ఆయన ఎమ్మెల్యేతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇక వారిని ఇంటింటికీ పంపిస్తున్నారు. అటు పార్టీకి ఇటు జనాలకు వారు కనెక్ట్ అయ్యేలా చూసుకుంటున్నారు.మరి అలాంటి చొరవ జనసేనలో కూడా ఉండాలి కదా అన్న చర్చ వస్తోంది. ఏడాది కూటమి పాలనలో జనసేన కూడా ముఖ్య భాగస్వామిగా ఉంది కదా. అందువల్ల జనం వద్దకు జనసేన ఎమ్మెల్యేలు కూడా వెళ్ళి తాము ఏమి చేశామో ప్రజలకు వివరించి వారి మెప్పు పొందాల్సిన అవసరం ఉంది కదా అని అంటున్నారు. ఆ తరహా కార్యక్రమాలకు జనసేన కూడా శ్రీకారం చుట్టవచ్చు కదా అని అంటున్నారు.వాటి కంటే ముందు జనసేన ఎమ్మెల్యేలు తమ సమస్యలు నేరుగా అధినేతకు చెప్పుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు. వారికి ఆ సదవకాశాన్ని ఇవ్వాల్సి వస్తే కనుక కచ్చితంగా ఒక సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సిందే అని అంటున్నారు. ఈ విషయంలో జనసేన అధినాయకత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. రాజకీయం అనేది నిరంతరం పరుగు పందెం లాంటిది. ఇక్కడ నో రిలాక్స్. ఏ మాత్రం ఆగినా వేరొకరు దూసుకుని పోతారు. అందువల్ల జనసేన సైతం ముందుకు సాగాల్సిన అవసరం అయితే ఉంది అని అంటున్నారు.

## ఘనంగా కృష్ణా మిల్క్ యూనియన్ రథసారథి చలసాని ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు

**చైర్మన్ చలసాని ఆధ్వర్యంలో మిల్క్ యూనియన్ దిన దినాభివృద్ధి చెందుతుంది**

**మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు ఆకాంక్ష**



**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పాల ఫ్యాక్టరీ ఆవరణలో చైర్మన్ చలసాని ఆంజనేయులు జన్మదిన వేడుకలను సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , పాలకవర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, సమితి అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ చైర్మన్ చలసాని ఆంజనేయులు సారథ్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది, పాడిరైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు మాట్లాడుతూ చైర్మన్ చలసాని ఆంజనేయులు సారథ్యంలోపాలకవర్గ సభ్యులు సహకారంతో, సమితి సిబ్బంది కృషితో కృష్ణా మిల్క్ యూనియన్ దినదినాభివృద్ధి చెందుతుందని ప్రగాఢ విశ్వాసం తెలియజేశారు.

## సుపరిపాలన తో ప్రజల వద్దకు తొలిఅడుగు



**ఇబ్రహీంపట్నం, జూలై 04 (వార్తా ప్రభ ప్రతినిధి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనతో కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారంనాడు కొండపల్లి మున్సిపాలిటీ 28వ వార్డు లో ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్,పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి అఫ్సర్, బూత్ కన్వీనర్ సయ్యద్ ఫరహాన్, విజయవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బసవ ఉమా మహేశ్వర రావు, నాయకులు కుమ్మరి శ్రీనివాసరావు, మాజీ వార్డ్ సభ్యులు షేక్ ఖాజా,కోట సురేష్, 26వ వార్డ్ అధ్యక్షులు కోట్ల రాజు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహోన్నత నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా

**రంగా జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన సామినేని ఉదయభాను**







**విజయవాడ పశ్చిమ జూలై 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశం కృషి చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా మహోన్నత నాయకుడని జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను కొనియాడారు. శుక్రవారం విద్యాధరపురంలోని వీఎం రంగా జంక్షన్ వద్ద ఉన్న స్వర్గీయ వంగవీటి రంగా విగ్రహం వద్ద విగ్రహ కమిటీ నాయకులు మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ, లింగం శివప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ వంగవీటి రంగా 78వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ రంగా విగ్రహానికి పూలమాలవేసి సామినేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి రంగా ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటికీ స్వర్గీయ రంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారంటే ఆయన ఎంతటి మహోన్నత నాయకుడో అర్థం అవుతుందని అన్నారు. స్వర్గీయ రంగా ఆశయాలను ఆయన అభిమానులుగా తాము ముందుకు తీసుకెళు తున్నామని ఉదయభాను చెప్పారు. ఎంతో కీలకమైన విద్యాధరపురం బైపాస్ సెంటర్లో స్వర్గీయ వంగవీటి రంగా నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మైలవరపు దుర్గారావు తదితరులను ఆయన అభినందించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న మాట్లాడుతూ పేద ప్రజల కోసం స్వర్గీయ వంగవీటి మోహన రంగా తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదని అన్నారు. రంగ స్ఫూర్తి యువతకు ఆదర్శప్రాయం అని ఆయన అన్నారు. కీలకమైన ఈ ప్రాంతంలో స్వర్గీయ రంగా నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని మైలవరపు దుర్గారావు, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మైలవరపు దుర్గారావును ముఖ్య అతిథులుగా పాల్గొన్న సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న, టిడిపి నాయకులు ఎం ఎస్. బేగ్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల రాజేష్, జనసేన నాయకులు బాడిత శంకర్ తదితరులు శాలువాలతో సత్కరించారు. రంగా జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేక్ ను రంగా అభిమానుల ఆనందోత్సాహాల మధ్య నాయకులు కట్ చేశారు. అనంతరం 1500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, అత్తులూరి ఆదిలక్ష్మి పెద్దబాబు,బుల్లా విజయకుమార్, మరుపిళ్ళ రాజేష్,ఉమ్మడి వెంకటేశ్వరరావు,గుడివాడ నరేంద్ర రాఘవ, కూటమి నాయకులు, తిరుపతి అనూష, మల్లేపు విజయలక్ష్మి,కే.యస్.ఎన్ మూర్తి, రెడ్డిపల్లి రాజు, సంభన బాబురావు, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెం లో సమస్యలు పరిష్కారించాలి

**- పి వి ఆంజనేయులు.**



**రెడ్డిగూడెం జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి:**రెడ్డిగూడెం మండలంలో అనేక సమస్యలు పరిష్కరానికి నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిగూడెం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో కామ్రేడ్ విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి వి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పి వి ఆంజనేయులు మాట్లాడుతూ రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎస్సీ ఏరియాలో దశాబ్దంన్నర కాలంగా సామాజిక భవన నిర్మాణం కలగానే మిగిలి పోతుందని, ఈ ప్రాంతంలో సామాజిక భవన ఆవస్యకతను ప్రజా ప్రతినిధులు, అధికారులు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కూలి పోవడంతో పాఠశాలలో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని, అలాగే పాఠశాల స్థలం దురాక్రమణకు వేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనీ, డ్రైనేజీ లో మురుగు పేరుకు పోవడంతో దోమలు విపరీతంగా పెరిగాయనీ, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్కా గృహాలు నిర్మించుకునే వారికి ప్రభుత్వం నుంచి బిల్లులు రాక లబ్ధిదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారనీ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఇబ్బందులు పెడితే ఆగేదే లేదని అన్నారు.రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో వసతులు మెరుగుపరచాలనీ, వచ్చిన నిధులతో కాంట్రాక్టర్ కొన్న ఫ్యాన్ లు, నాలుగు డోర్లు బిగించి బిల్లులు చేసుకుంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు. అక్కడ కోతుల వలన విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందనీ కనుక అక్కడ సోలార్ ఫెన్సింగ్ వేయాలని, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కూడా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఇన్ని సమస్యలు ఉంటే అధికారంలో ఉన్న వారు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కనుక ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి యం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిరెడ్డి మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, విజయ్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండె చప్పుడు వంగవీటి మోహన రంగా

**రంగా జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన ఆకుల శ్రీనివాస్, వడ్లాని మాధవరావు**





**విజయవాడ పశ్చిమ జూలై 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల గుండె చప్పుడుగా స్వర్గీయ వంగవీటి మోహన రంగా నిలిచిపోయారని ప్రముఖ రాజకీయ నాయకులు, కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ కొనియాడారు. శుక్రవారం విజయవాడ వన్ టౌన్ లోని శంకర్ కేఫ్ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ రంగా విగ్రహం వద్ద విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగా పేరిట ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఆయన కట్ చేసి స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పోరాటం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప యోధుడు వంగవీటి మోహన రంగా అని అన్నారు. ఎమ్మెల్యేగా ఆయన కేవలం మూడు సంవత్సరాలు పాటే పనిచేసినా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశం పోరాడే వారిని, ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. పేదల పెన్నిధిగా పేరు పొందిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా అనుయాయులుగా ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదని, మహోన్నత శక్తి అని అన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం పాటు పడ్డ మహా నాయకుడని కొనియాడారు. స్వర్గీయ రంగా ఆశయసాధన కోసం నేటి తరం నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యర్రంశెట్టి అంజిబాబు, ఆలమూరు సాంబశివరావు, పోతిన బేసుకంటేశ్వరుడు,కుప్పా విజయభాస్కర శర్మ, ముద్దాని లీలా ప్రసాద్, వడ్లాని శంకరరావు, కొణిజేటి రమేష్, నూకల నాగేశ్వరరావు, వి వి కే నరసింహారావు, చందన సతీష్, పల్లంటి దుర్గారావు, కర్రీ గౌరీ, దొడ్డ రాజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సీనియర్ నాయకులు సనక వెంకటేశ్వరరావు, మజ్జి మురళీమోహన్, గోరిపర్తి గోపాలకృష్ణ లను పూలదండలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వర్గీయ రంగా అభిమానులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు, రంగాలకు కాంగ్రెస్ పార్టీ నివాళులు



**ఇబ్రహీంపట్నం, జూలై 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి, కార్మిక నాయకుడు వంగవీటి మోహన్ రంగా 78 వ జయంతి లను పురస్కరించుకొని శుక్రవారం నాడు కొండపల్లి కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్స్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట సమరయోధుడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం విప్లవ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ మన్యం ప్రజల గుండెల్లో స్వాతంత్రవిప్లవ జ్వాలా వెలిగించిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అదేవిధంగా వంగవీటి మోహన రంగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని తక్కువ కాలంలోనే రాష్ట్ర నేతగా ఎదిగిన వ్యక్తి రంగా అని, కుల,మతాలకు అతీతంగా పేద ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై తన జీవితాన్ని అంకితం చేశారన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం వంగవీటి మోహన రంగా ఎంత కృషి చేశారని ప్రజలకు తాను ఉన్నంతవరకు ఎలాంటి భయం లేకుండా నిస్వార్థంగా సేవ చేశారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు,సగ్గుర్తి సుధాకర్ మరియు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పచ్చావ చిన్న పేరయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన ఇరిగినేని, దారపనేని



**కనిగిరి జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దివంగత కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చవ చిన్న పేరయ్య భౌతిక కాయానికి ఇరిగినేని తిరుపతి నాయుడు కుమారులు రాజేంద్రప్రసాద్, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. పీసీ పల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గద్దం బాలసుబ్బయ్య,, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, మన్నం వెంకటస్వామి, మోపాడు గ్రామ టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొరుబోయిన గిద్దయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహ యాదవ్, దేవరపు శ్రీహరి, దేవరపు దాల్ మాలాద్రి, యార సింగ్ రాయుడు, మల్లే రాహుల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సప్పిడి రామయ్య, దారపనేని వారి కుటుంబ సభ్యులు, పచ్చావా వారి కుటుంబ సభ్యులు,మహంకాళి వారి కుటుంబ సభ్యులు, మోపాడు గ్రామస్తులు, భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారికి ఆషాఢ మాసం సారె సమర్పించిన ఏ సీ పీ దుర్గారావు దంపతులు





**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పాతబస్తీలో ని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం ఉదయం "వెస్ట్ డివిజన్ ఏ సీ పీ దుర్గారావు దంపతులు " "అషాడ మాసం సారె" సమర్పించారు. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోత్సారణలతో ఏ సి పీ కార్యాలయం నుండి ఏ సీ పీ దుర్గారావు దంపతులు అమ్మవారి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. విశేష అలంకరణతో పాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెజవాడ కనుక కనకదుర్గమ్మ ప్రధాన ఆలయంలోకి నిత్యం జరిగే పూజా విధానాన్ని వన్ టౌన్ పోలీసు స్టేషన్ నిర్మించిన అమ్మవారి ఆలయంలో జరుగుతున్న విషయం తెల్సిందే. అదేవిధంగా ఇక్కడ ఏ సి పీ దంపతులు ఆషాఢ మాసం సంప్రదాయం ప్రకారం ఇక్కడ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## పింగళి వెంకయ్యకు ఘన నివాళులు

**జి జి హెచ్ సూపర్డెంట్ ఆశాలత**



**మచిలీపట్నం జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతిని మచిలీపట్నం పింగళి వెంకయ్య వైద్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిజిహెచ్ సూపర్డెంట్ ఆశాలత మాట్లాడుతూ భారతదేశానికి జాతీయ జెండాను రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా వాసి కావడం జిల్లా ప్రజలకు గర్వకారణం అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలకు స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వైద్య కళాశాలగా నామకరణ చేయటం ఆనందంగా ఉందన్నారు. పింగళి వెంకయ్య వైద్య కళాశాల వైద్య విద్యార్థులతో వర్ధంతిని కళాశాల ఆడిటోరియంలో నిర్వహించామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమన్నారు. భారత జాతీయ ఉద్యమంలో ఆయన సేవలను వైద్య కళాశాల విద్యార్థులకు వివరించారు. ఎంతో మహోన్నతమైన వ్యక్తి కృష్ణా జిల్లా వాసి, ఆయన జీవిత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పింగళి వెంకయ్య వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మంజుల, వైద్య కళాశాల సిబ్బంది వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగారావు జయంతి



**విస్సన్నపేట జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో బెజవాడ బెబ్బులి వంగవీటి మోహన రంగారావు జయంతి కార్యక్రమాన్ని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి సీతారామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి అందరికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు వాసు బాబు అరిగే ధనుంజయ్ టి శ్రీనివాసరావు జివి రావు హరీష్ వనమా ప్రసాద్ జనసేన నాయకులు కే శ్రీనివాసరావు డి స్వామి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వున్న నాయకుడు వంగవీటి రంగా

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ● కండ్రిక సెంటర్ లో వంగవీటి రంగా జయంతి కార్యక్రమం ● రంగా విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో ప్రజానాయకుడు వంగవీటి రంగా అభిమానులు లేని ప్రాంతం లేదు..రాష్ట్ర ప్రజల గుండెల్లో రంగా చిరస్థాయిగా మిగిలివున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లోని వంగవీటి రంగా సర్కిల్ వద్ద వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో రంగా 78వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శివనాథ్ ముందుగా వంగవీటి రంగా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. .కృష్ణలంక ప్రాంతంలో ఎవరికి ఏ కష్టమైనా అండగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించేవారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తుది శ్వాస వరకు శ్రమించారని కొనియాడారు. రంగా అనుచరుడిగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్నాడన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా విజయవాడ నగరం ప్రయాణిస్తుందన్నారు. అందరం కలిసి రంగా ఆశయాల సాధన కోసం కృషి చేద్దామన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రంగా ఒక శక్తిగా ఆనాడు ప్రజలకు అండగా నిలబడి సమస్యలను పరిష్కరించాడన్నారు. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చి నగరంలో జీవించే వారికి, అరాచక శక్తుల నుంచి కాపాడి అండగా వుండేవారన్నారు. రంగ కుటుంబంతో వున్న అనుబంధం గుర్తు చేసుకున్నారు.రంగా ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగా ఆశయసాధన కమిటీ అధ్యక్షుడు మద్దంశెట్టి అంజిబాబు, గౌరవ అధ్యక్షుడు నవనీతం సాంబశివరావు, కోశాధికారి వట్టే వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యుడు కంద సాంబయ్య , టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సూరవరపు నాగరాజు, టిడిపి నాయకులు దాసరి కనకరావు, పైడి శ్రీను, పైడి తులసి, పలగాని భాగ్యలక్ష్మీ, పందిరి వాసు లతో పాటు రంగా ఆశయసాధన కమిటీ సభ్యులు, ఎన్డీయే కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెజవాడలో జీతాల్లేని ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో గోమాతలు

**అందుకే నేమో అవుల యజమానులకు జరిమానా విధిస్తామని ప్రకటించిన వీఎంసీ అధికారులు**
**నిమ్మకు నీరెత్తినట్టున్నారు**
**గోవులు సంచారం నియంత్రణ పై చేతులెత్తేసిన వీఎంసీ అధికారులు**





**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో గో సంచారం వల్ల ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. గో మేధం ఆవుపంచకం వల్ల రోడ్లు, వీధుల్లో అపరిశుభ్రత ఏర్పడుతోందని,గో సంచారం నిషేధిస్తూ గోవులను పురవీధుల్లో వదిలేస్తే ఒక్కొక్క గోవు యజమానికి రూ 10 వేలు జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ పదే పదే హెచ్చరికలతో పత్రికా ప్రకటనలు చేయడం ఆనవాయితీగా మారిందే తప్ప ఖచ్చితత్వం అమలు అటకెక్కించారనే విమర్శలు నిజం చేస్తూ విజయవాడలో ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని చోట్లా ఆవులు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న తీరుపై స్థానికుల నుండి విమర్శల్లో వచ్చిపడుతున్నాయి. సంబంధించిన పశు వైద్యాధికారి లాభం లేని విధులు జోలికి అస్సలు పోరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్డుపై సంచరించే అవులుని గుర్తించి వాటి యజమానులకు రూ 10 వేలు జరిమానా విధిస్తూ స్వయంగా వీఎంసీ కమిషనర్ జారీ చేసిన ఆదేశాలు ప్రకటనలకే పరిమితం కావడంతో..వాటిని నియంత్రణ చర్యలు చేపట్టడంలేదు. ఒకవేళ నగరంలో అడ్డు అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా, అడ్డదిడ్డంగా శరవేగంగా నడుపుతున్న వాహనాలు నియంత్రణ చర్యలు ఇబ్బంది గా మారాయి. అందుకే వేళాపాళ లేకుండా గోవులు రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్ ని నియంత్రణ కోసమే తాము ఇలా చేద తీరుతున్నట్టుగా ఆవులు మున్సిపల్ కమిషనర్ అధికారుల నిర్లక్ష్యం హేళన చేస్తున్న ట్టు అవులు రోడ్డుపై బైఠాయించడం జరుగుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలారా..!

***కూటమి నాయకులు గడప గడపకు వస్తున్నారు.***
***ఎన్నికల్లో ఇచ్చిన హామీల పై నిలదీయండి.***
***ఎస్ సి సెల్ వై సి పీ నేత కన్నమాల.శామ్యూల్***



**పెనుగంచిప్రోలు, జులై 4( వార్త ప్రభ )** ఆంధ్ర రాష్ట్ర ప్రజలారా..కూటమి నాయకులు గడప గడప కు అనే కార్యక్రమంలో మీ ఇంటికి వస్తున్నారు, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన ఈ సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ అన్నీ ఇచ్చేసాం అని చంద్రబాబు చేస్తున్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వచ్చిన విధంగా సంక్షేమ పథకాలు మాకు రాలేదని కూటమి నాయకుల కు ధైర్యం గా ప్రశ్నంచండి అని రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల. శామ్యూల్ తెలిపారు.శుక్రవారం తన గృహంలో విలేకర్ల సమా వేశం లో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో 6 హామీలు ప్రకటించిన విధంగా మీకు నిజంగా సూపర్ సిక్స్ మరియు 143 హామీలు వచ్చినాయా..? రాకపోతే మీ ఇంటికి వచ్చే కూటమి నాయకులను నిలదీసి ప్రశ్నించండన్నారు.1.గత ఏడాది తల్లికి వందనం డబ్బులు ఏవి..? ఎవరి జేబుల్లోకి వెళ్లాయి..?2.ఆడబిడ్డనిధి నెలకు 1500 రూపాయలు ఏవి..?3.గ్యాస్ బండల డబ్బులు అందరికి పడటం లేదు ఎందుకు..?4.ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు ఇవ్వటం లేదు..?5.ఇరవై లక్షల ఉద్యోగాలు అన్నారు..? ఇప్పటి వరకూ ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు ఇవ్వలేకపోయారు.6.నిరుద్యోగభృతి నెలకు 3 వేలు అన్నారు ఎందుకు ఇవ్వటం లేదు అన్ని ప్రతి ఒకరు మీ ఇంటికి వచ్చే కూటమి నాయకులను నిలదీసి అడగాలని రాష్ట్ర వై ఎస్ ఆర్ పార్టీ ఎస్ సి సెల్ ప్రధాన కార్య దర్శి కన్నమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శీలంమంగారావు, జగ్గయ్యపేట పట్టణ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రంగోలు వినోద్ కుమార్, దేరంగుల తిరుపతిరావు, బొబ్బిలపాటి నాగరాజు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్, పార్కు కార్మికుల జీతాలు పెంపుదల చేయాలి

**ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తూర్పు ఎమ్మెల్యే గద్దెకు వినతి**



**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంజనీరింగ్ కార్మికులకు, పార్కు కార్మికులకు జీతాలు పెంపుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ నీ వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ మునిసిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్క్ కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి కేటగిరీల వారీగా 21000-24500 రూపాయల వరకు వేతనాలు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచి ఇవ్వాలని కోరారు. మునిసిపల్ పర్మినెంట్ కార్మికులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆరు డి ఏలు, మరియు రిటైర్డ్ అయిన కార్మికుల గ్రాటిట్యూ రాష్ట్ర ప్రభుత్వం సత్వరం విడుదల చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, మున్సిపల్ కార్మికుల రిటైర్మెంట్ స్థానంలో మరియు మరణించిన వారి స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించాలని కోరారు. స్కూల్ స్వీపర్లకు వాచ్మెన్ లకు కనీస వేతనాలు 21000 రూపాయలు అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు తన వంతు కృషి చేస్తారని ఈ సందర్భంగా గద్దె నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, ఆల్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ నగర అధ్యక్షులు ధారా రాంబాబు, వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆరాధ్య దైవం రంగా

***అక్కల రామ్మోహన్రావు (గాంధీ)***
***కొండపల్లిలో ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు***



**ఇబ్రహీంపట్నం, జూలై 04(వార్తా ప్రభ ప్రతినిధి):**బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగా అని అన్నారు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ).వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు సందర్భంగా వేడుకలను కొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపి, రంగా అభిమానులు పాల్గొన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్, బీ కాలనీ వద్ద ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేదవాడికి అండగా నిలిచిన ఏకైక నాయకుడు రంగాన్ని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, అణగారిన వర్గాలకు ఆయన ఎప్పుడు ఆరాధ్య దైవంగా చరిత్రలో నుంచి పోతారని తెలిపారు. ఆయన ఆశయాలకు సాధన అనుగుణంగా అభిమాని పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బోలియ శెట్టి శ్రీకాంత్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాధిక, బీజేపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు మాధురి, నాగబాబు నాయకులు, రంగా అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## బాల్యదశలోనే బూస్టర్ల అవసరాన్ని పునరుద్ఘాటిస్తోన్న ప్రజారోగ్య నిపుణులు



**విశాఖపట్నం, జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి:** చిన్న వయసులోనే రోగనిరోధకత మెరుగుపరిచే దిశగా భారతదేశం పురోగమిస్తున్న కొద్దీ, పిల్లల టీకా షెడ్యూల్లో కీలకమైన విండోను విస్మరించవద్దని తల్లిదండ్రులు , ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను నిపుణులు కోరుతున్నారు, పాఠశాలలో చేరే వయస్సులో డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు పోలియో యొక్క బూస్టర్ డోస్ లను తప్పనిసరిగా వేయించాల్సిందిగా వారు సిఫార్సు చేస్తున్నారు. శిశువుగా వున్నప్పుడు వేసే ప్రాథమిక టీకాలు శరీరంలో ముందస్తు రక్షణను అందిస్తుండగా, డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు, మరియు పోలియోకు రోగనిరోధక శక్తి కాలక్రమేణా తగ్గుతుందని శాస్త్రీయ ఆధారాలు చూపిస్తున్నాయి. పిల్లలు సకాలంలో బూస్టర్ షాట్లు పొందకపోతే, వారు తీవ్రమైన వ్యాధుల ప్రమాదంలో పడవచ్చు, ముఖ్యంగా వారు పాఠశాలకు వెళ్లడం ప్రారంభమై , ఎక్కువ మందితో సంభాషించడం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత అధికంగా ఉంటుంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ఐపి) 6, 10 మరియు 14 వారాల వయస్సులో డిటిపి టీకాను సిఫార్సు చేస్తుంది, ఆ తరువాత 16- 24 నెలల వయస్సులో బూస్టర్ మోతాదు వేయాలి. అలాగే 6 మరియు 14 వారాల వయస్సులో 2 పాక్షిక మోతాదుల పోలియోను సిఫార్సు చేస్తుంది. అయితే, ఒక పిల్లవాడు 4-6 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి, రక్షిత యాంటీబాడీ స్థాయిలు తగ్గుతాయి, తద్వారా వారు ఇన్ఫెక్షన్ మరియు సంభావ్య వ్యాప్తికి గురవుతారు."చిన్నతనంలో మనం అందించే ఇమ్యునైజేషన్ షెడ్యూల్ మన పిల్లల ఆరోగ్యానికి పునాది వేస్తుంది. మనం ఆ పునాది లపై మరింత రోగ నిరోధక శక్తి నిర్మించాలని విశాఖపట్నంలోని లోటస్ హాస్పిటల్స్లో పీడియాట్రిషియన్, లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ కెవి రాజా రమేష్ అన్నారు. 4 నుండి 6 సంవత్సరాల వయస్సులో బూస్టర్లు ఆ ముందస్తు రక్షణను బలోపేతం చేయడానికి మరియు అది పాఠశాల సంవత్సరాలలో కొనసాగేలా చూసుకోవడానికి అవసరం" అని ఆయన జోడించారు. "ఐఏపి ఈ కాలాన్ని కీలకమైనదిగా గుర్తించింది , డిపిటి, పోలియో వంటి కీలక వ్యాక్సిన్లకు బూస్టర్లను సిఫార్సు చేస్తుంది. ఈ మార్గదర్శకత్వాన్ని అనుసరించడం రోగనిరోధక శక్తి క్షీణించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది , వ్యాధి నియంత్రణలో మనం సాధించిన పురోగతిని కాపాడుతుంది."ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్న వేళ, అనేక పాఠశాలలు తాజా ఆరోగ్యం , టీకా రికార్డులను అడగడం ద్వారా తల్లిదండ్రులకు సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకేసారి చేసే పని కాదు. ఇది మనం ఆరోగ్యంగా ఉండటానికి అనుసరించాల్సిన ముఖ్య అంశం. పాఠశాలకు వెళ్లక మునుపే, మీ బిడ్డ పూర్తిగా రక్షించబడుతున్నారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి, అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి.

## 39 వ,డివిజనులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహణ



**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**39వ డివిజన్ స్థానిక పెరుమాళ్ళ కుటుంబరావు వీధి, బాలాజీ ఆశ్రమం రోడ్డు లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు"లి కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, 39 వ డివిజన్ అధ్యక్షుడు కె శివ శర్మ,నాయకులు మైలవరపు వీరబాబు,39,44 క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, డివిజన్ యూనిట్ ఇంచార్జ్ రెంటపల్లి రవికుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు నెల్లూరి వీర్రాజు(నాని),రేగళ్ల సురేష్,రామిశెట్టి విజయ్,డివిజన్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు ప్రదర్శించిన ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ మార్గదర్శకం





**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద, శుక్రవారం ఉదయం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను అర్పించి, దేశానికి అపూర్వమైన స్ఫూర్తినిచ్చిన మహానుభావుడు. దేశభక్తి, ధైర్యసాహసాల పరాకాష్ఠగా నిలిచిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేటి యువత అతని స్ఫూర్తిని అనుసరించి దేశసేవలోకి ముందుకు రావాలని, ప్రజల సేవ చేయడం ద్వారా నిజమైన దేశభక్తిని చాటాలని అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు మన దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని, అతని ధైర్యం, త్యాగం, దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయని, అటువంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లాన్నర్ సంజయ్ రత్న కుమార్, పర్యవేక్షణ ఇంజినీర్ పి. సత్యనారాయణ, అకౌంట్ ఆఫీసర్ బి సత్యనారాయణ మూర్తి, ఇతర విఎంసి సిబ్బంది, పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

**సిపియం కొండపల్లి పట్టణ కార్యదర్శి, యం మహేష్**



**ఇబ్రహీంపట్నం, జూలై 04 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు గుదిబండగా స్మార్ట్ మీటర్లు వాటిని తక్షణమే రద్దు చేయాలని , స్మార్ట్ మీటర్లను కమర్షియల్ స్మార్ట్ మేటర్లను ఇప్పటికే ఏర్పాటు చేయడంతో కమర్షియల్ స్మార్ట్ మీటర్ల వినియోగదారులు కరెంట్ బిల్లులు చూసి షాక్ గురయ్య పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించేందుకు రాబోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క పౌరుడు ఈ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు పోరాటాలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో కొండపల్లి బ్యాంక్ సెంటర్ వద్ద స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలి ట్రూ అప్ యూజర్ చార్జీలు రద్దు చేయాలని సఖి ఒప్పందం రద్దు చేయాలని టైమ్ ఆఫ్ డే విధానం రద్దు చేయాలంటూ ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సందర్భంగా స్మార్ట్ మీటర్లు మా ఇంటికి బిగించొద్దంటూ పోస్టర్ ఆవిష్కరించిన సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం మహేష్ , టౌన్ కమిటీ సభ్యులు ఏ విఠల్ రావు , ఈ కొండలరావు , ఎస్కే భాష , బి వెంకటేశ్వరరావు , ఎల్ పార్వతి , బేబీ , పిఎన్ఎం కవి , ఎన్ బాబ్జి ,కే కోటేశ్వరరావు , పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు రాజ మాతృమూర్తి మృతి.



**మచిలీపట్నం జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర శిష్టి కర్ణలు సాధికార సమితి కన్వీనర్, పెనమలూరు నియోజవర్గ అబ్జర్వర్ హక్కు మంత్రి రాజా మాతృమూర్తి లక్ష్మీ గురువారం రాత్రి స్వల్ప అస్వస్థతతో మృతి చెందారు. ఆమె హౌసింగ్ బోర్డ్ కాలనీ స్వగృహం నందు భర్త , కుమారుడు ,కోడలు, మనవడు మనవరాలు దగ్గరే ఉన్నారు.రాజా మాతృ మూర్తి లక్ష్మీ మృతి చెందిన వార్త వినగానే శుక్రవారం ఆమె భౌతిక కాయాన్ని సందర్శించడానికి వేలాదిమంది వచ్చారు. లక్ష్మీ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు రాజ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## సుభద్ర కు అభినందనలు

**కాకినాడ జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ సిటీ వాలంటీర్స్ వింగ్ అధ్యక్షురాలుగా మన్యం దుర్గా సుభద్ర పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందలు తెలిపిన కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి,మాజీ మంత్రి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా,రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, సుంకర శివ ప్రసన్న,పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు అభినందించారు.



## మిషన్ పరిశోధక విద్యార్థిగా ఎంపికైన జాహ్నవిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూలై 4 (వార్తప్రభ)**పట్టణం బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కు విచ్చేసిన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన జాహ్నవి అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మిషన్‌లో పరిశోధక విద్యార్థిగా ఎంపిక కావడం గర్వకారణమని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. జాహ్నవి సాధన పాలకొల్లు మాత్రమే కాకుండా మొత్తం రాష్ట్రానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో జాహ్నవి చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకం. ఇలాంటి ప్రతిభావంతులు రాష్ట్రానికి ఒక విలువైన సంపద. జాహ్నవి మరిన్ని విజయాలు సాధించి, దేశ ఖ్యాతిని ప్రపంచస్థాయిలో నిలిపేలా పరిశోధనల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఇలాంటి ప్రతిభావంత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. యువతకు సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో ఆసక్తి పెంచేలా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా జాహ్నవి ఆ స్థాయికి రావటానికి కష్టపడిన విధానాన్ని విద్యార్థినిలకు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాహ్నవిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు మరియు గురుకుల పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**జగ్గయ్యపేట జులై 4 (వార్తప్రభ )** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో 22వ వార్డు మిట్టగూడెంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ , శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గింజుపల్లి రమేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ గొట్టే నాగరాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ అన్వర్, జిల్లా మైనార్టీ కార్యదర్శి షేక్ మదార్, క్లస్టర్ షేక్ ఖాసిం మరియు నాయకులు ముల్లపూడి అప్పారావు, షేక్ అక్బర్, దువ్వల రామకృష్ణ, కావేటి కృష్ణ, వేట వెంకయ్య, కారం శ్రీను, ప్రసాదపు పెద్ద మురళి, మార్తి అచ్చయ్య, పునుగుపాటి అయ్యప్ప, కావేటి కోటి, చొప్పవరపు సైదులు, తరమని వీరాచారి, బొక్కల గోపి బాబు, పసుపునూరి పెద్ద శివ, ప్రసాదపు హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తాం : యార్లగడ్డ



**హనుమాన్ జంక్షన్, జూలై4(వార్తాప్రభ)** రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవానికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన బాపులపాడులోని హనుమాన్ నగర్ లో శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావ్ ముందుగా హనుమాన్ నగర్ లోని విగ్నేశ్వర ఆలయంలో పూజలు చేసిన అనంతరం హనుమాన్ నగర్ లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలాల దరఖాస్తులు సచివాలయంలో తీసుకోవడం లేదని స్థానికులు ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేశారు. స్పందించిన యార్లగడ్డ ఇళ్ల స్థలాల దరఖాస్తులను ఆఫ్ లైన్లో తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు క్యాబినెట్లో తీర్మానం చేశామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు అందరికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు తన సిద్ధంగా ఉన్నానని అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. ప్రజల క్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను, గత ఏడాది కాలంలో గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, చిరుమామిళ్ల సూర్యం, పుట్టా సురేష్, ముల్పూరి సాయి కళ్యాణి, గుండపునేని ఉమా ప్రసాద్, చింతల వెంకట శివ అప్పారావు, చిన్నాల చిన్నా, దుట్టా శ్రీమన్నారాయణ, అట్లూరి శ్రీను, గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, పొట్లూరి బెనర్జీ, మాదల శ్రీను, వల్లూరుపల్లి నాని, కుమ్మారెడ్డి రాజేష్, అక్కినేని గోకుల్, దన్నే దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం ఆదేశాలు







**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కొత్త రాజరాజేశ్వరి పేట, దాబా కోట్ల సెంటర్, అజిత్ సింగ్ నగర్, అయోధ్య నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్లలో నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, మురుగు నిరుపారుదలకు తగిన చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అన్నారు. కొత్త రాజరాజేశ్వరి పేట రైల్వే ట్రాక్ వద్ద ఉన్న నిర్మాణ దశలో ఉన్న స్టామ్ వాటర్ డ్రైన్ ని పరిశీలించారు. డ్రైన్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్య నగర్ లోని అన్నా క్యాంటీన్ పరిశీలించారు. సమయపాలన, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి, వాడుకనీరు సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా ఉండాలని, అన్న క్యాంటీన్ కి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఆహారంలో నాణ్యత, ఇచ్చే టోకెన్లు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుండాలని కమిషనర్ అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి, ధైర్య సాహసాలు అల్లూరికే సాధ్యం.

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



**అమరావతి జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** బ్రిటిష్ సామ్రాజ్య శక్తిని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి దేశభక్తులు అరుదుగా జన్మిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆయన జీవితం గురించి ఆయన సాగించిన విప్లవ పోరాటాల గురించి అందరూ ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు ఉత్సవాలు జరిగాయని ఆయన తెలిపారు. సీతారామరాజు జీవితముపై గతంలో హీరో కృష్ణ సినిమాలు తీశారని అల్లూరి సీతారామరాజు త్యాగాలను యువత ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారితో పోరాటం చేశారని ఆనాడు గుంటూరు కలెక్టర్ గా ఉన్న కోర్కోటకుడు లూథర్ ఫోర్ట్ ని అల్లూరి సీతారామరాజును పట్టుకుని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యేకంగా విశాఖపట్నం కలెక్టర్ గా 1924 ఏప్రిల్ 17 తేదీన బదిలీ చేశారని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు పోరాటం భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. ఏ దేశమైనా గర్వించదగిన మహా యోధుడు అల్లూరి ఆయన దేశభక్తి ధైర్య సాహసాలు యువకులందరికీ ఆదర్శం కావాలన్నారు.

## వాడ వాడల ఘనంగా రంగా జయంతి వేడుకలు



**పెడన జూలై 4 వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ తూర్పు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగారావు జయంతి వేడుకలు శుక్రవారం నాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ కూడా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే గూడూరు బంటుమిల్లి పెడన కృత్తివెన్ను మండలాల్లోని పలు పార్టీలు నాయకులు ఆయా ప్రాంతంలోని రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు వంగవీటి చేసిన సేవలను పలువురు కొనియాడారు. మండల పరిధిలోని చేవేంద్ర గ్రామంలో కూనపరెడ్డి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో కటకం అర్జునరావు కూనపరెడ్డి సుబ్బారావు బావిశెట్టి కృష్ణ కూనపరెడ్డి వెంకన్న కోటప్రోలు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి మోహన రంగ జయంతి కార్యక్రమం

### వంగవీటి మోహన రంగ విగ్రహానికి ఘన నివాళు లర్పించిన మాజీమంత్రి వెలంపల్లి



**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 44వ డివిజన్ చెరువు సెంటర్ లోని వంగవీటి మోహన రంగ విగ్రహం వద్ద శుక్రవారం వంగవీటి మోహన రంగ జయంతి సందర్భంగా 44వ డివిజన్ వైసిపి నాయకులు పెద్ది సత్య సాయి బాబు, 45వ డివిజన్ వైసిపి నాయకులు సరగడ్డ శంకర్ రెడ్డి , వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని వంగవీటి మోహన రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, బాపతి కోటిరెడ్డి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగ వీటి రంగా జయంతి



**కోడూరు, జులై 4 (వార్తా ప్రభ) :**కోడూరు ప్రధాన సెంటర్లో ఉన్న వంగవీటి రంగా విగ్రహం వద్ద కోడూరు మండలం జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో రంగా 78వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన సెంటర్లో మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వంగవీటి రంగా ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని, రంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కుల మత రాజకీయాలకు అతీతమైన నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో రంగా అభిమానులు, స్థానిక జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో నోటు పుస్తకాలు స్టేషనిరి పంపిణీ



**జగ్గయ్యపేట జులై 4 (వార్తప్రభ )** మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కు జగ్గయ్యపేట జీవిత బీమా సంస్థ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయుడు, రమణ నోటు పుస్తకాలు, పెన్సిల్, రబ్బరు, చెక్ మరలు, పెన్నులు , ఎక్కముల పుస్తకాలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా పురోభివృద్ధికి నోటు పుస్తకాలు స్టేషనిరి ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం ఎం కె ప్రసాద్ , సర్పంచ్ మణి హుస్సేన్, విద్యా కమిటీ ఛైర్మన్ జగ్గయ్యపేట మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కు జగ్గయ్యపేట జీవిత బీమా సంస్థ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మన్ నాయుడు, రమణ నోటు పుస్తకాలు, పెన్సిల్, రబ్బరు, చెక్ మరలు, పెన్నులు ,ఎక్కముల పుస్తకాలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా పురోభివృద్ధికి నోటు పుస్తకాలు స్టేషనిరి ని అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎం.కె.ప్రసాద్ , సర్పంచ్ మణి హుస్సేన్, విద్యా కమిటీ ఛైర్మన్ ధారావత్ రోజా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మంగతాయాయమ్మ టీవీ సుజాత,పర్చా లక్ష్మణరావు పాల్గొన్నారుధారావత్ రోజా ఉపాధ్యాయిని ఉపాధ్యయులు మంగతాయాయమ్మ టీవీ సుజాత,పర్చా లక్ష్మణరావు పాల్గొన్నారు

## మున్నేరు ఆయకట్ట నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**వత్సవాయి జులై 4 (వార్తప్రభ)** మున్నేరు ఆనకట్ట పోలంపల్లి నుండి మునేరు కాలవకి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ శ్రీరామ్ రాజగోపాల్ శుక్రవారం నీటిని విడుదల చేయటం జరిగినది. ఈనీటి ద్వారా మూడు మండలాలు వత్సవాయి పెనుగంచిప్రోలు నందిగామ పరిధిలోనీ 25 గ్రామాల్లో సుమారు 25.000 ఎకరల ఆయకట్టకు నీరు చేరుతుంది. అనకట్ట దగ్గర రైతులతో జరిగిన చర్చలో మున్నేరు పాత ఆనకట్టను పూర్తిస్థాయిలో మరమత్తులు చేయుటకు సుమారు 19.09 కోట్ల నిధులు మంజూరు కోరకు తీవ్రంగా ప్రయత్నించున్నట్లు ఈ మరమ్మత్తులను వచ్చే వేసవి కాలంలో పూర్తి చేయగలము అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్నేరు ప్రాజెక్టు కమిటి చైర్మన్, వైస్ చైర్మన్, మరియు రైతులు మరియు అధికారులు డీ. ఇ. ఇ రఘు . ఏ.ఐ. ఇ. మరియు వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి రాంబాబు మరియు వత్సవాయి, నందిగామ మండలంలోని వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి, వంగవీటి, రోశయ్య జయంతి వేడుకలు

### భవానీపురం శివాలయం సెంటర్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నివాళులు





**విజయవాడ పశ్చిమ జూలై 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక పశ్చిమ నియోజకవర్గం భవానీపురం శివాలయం సెంటర్లో ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమర వీరులు అల్లూరి సీతారామరాజు, ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా, ప్రజాస్వామ్యవాది కొణిజేటి రోశయ్య జయంతుల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన నాయకురాలు తిరుపతి అనూష - సురేష్ లు అధ్యక్షతన వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, ఏపీ ఐఐసీ డైరెక్టర్ మరియు రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు దర్శి వాసు, గుజ్జరి అమరబాబు తదితరులు హాజరై, మూడు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎన్టీఆర్ అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ "భారత దేశపు స్వాతంత్ర్యం కోసం తన నిండు యవ్వనాన్ని త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం కోసం ధీటుగా నిలబడి ప్రజల హక్కుల కోసం పోరాడిన వంగవీటి మోహన రంగా, నిరాడంబర రాజకీయ జీవనానికి ప్రతీక అయిన కొణిజేటి రోశయ్య %-% వీరి జీవితాలు తెలుగు ప్రజలకే గర్వకారణం. ఈ తరం యువత వీరి త్యాగాలను తెలుసుకుని, వారు అనుసరించిన నైతిక విలువల మార్గంలో సాగాలి. మనం పార్టీ పరంగా కాకుండా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం అనే విలువలకు కట్టుబడి పనిచేయాలన్నది ఈ మహానుభావుల ఆశయం. ఆ ఆశయాలే మన మార్గదర్శకాలు కావాలి" అని చెప్పారు. ఏపీఐఐసీ డైరెక్టర్ %ు% జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ మాట్లాడుతూ "ఈ ముగ్గురు నాయకులు తారసపడిన కాలం వేరు, పోరాట మార్గాలు వేరు అయినప్పటికీ... అందరికీ ఒకే లక్ష్యం.. ప్రజల కోసం జీవించటం. అల్లూరి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించారు. వంగవీటి కులదౌర్జన్యం, భూస్వామ్య విధానాలను ధీటుగా ఎదుర్కొన్నారు. రోశయ్య పాలకుడిగా ప్రజల మన్ననలు పొందారు. ఈ రోజు మనం వారిని కేవలం నివాళుల కోసం మాత్రమే గుర్తించకుండా, వారి ఆశయాలను క్షేత్రస్థాయిలో ఆచరించాలి. యువత, నాయకత్వం కలిగిన ప్రజాప్రతినిధులు ఈ మార్గంలో నడవాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష మాట్లాడుతూ "జనసేన పార్టీ సామాజిక న్యాయం కోసం స్థాపించబడింది. అల్లూరి పోరాటం, రంగన్న ప్రజా ప్రేమ, రోశయ్య వినయవంతమైన సేవా దృక్పథం.. ఇవన్నీ మన పార్టీ సిద్ధాంతాలకు ప్రేరణగా నిలుస్తున్నాయి. నేడు సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కష్టాలను అర్థం చేసుకునే నాయకత్వం అవసరం. ఈ మహనీయుల జీవితాలు దానికి మార్గాన్ని చూపుతున్నాయి. మహిళలు, యువత ఈ ఆశయాల్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలి" అని అన్నారు. ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు దర్శి వాసు మాట్లాడుతూ "వంగవీటి మోహన రంగా ఆర్యవైశ్య సామాజిక వర్గానికే కాక, అన్ని వర్గాల పేద ప్రజలకు ఆయుధం లాంటి వ్యక్తి. ఆయన జయంతిని ఇలా పార్టీలు, వర్గాలు అనే గీతలు దాటించి జరుపుకోవడం ఆహ్లాదకరం. మేం ఆయనను ఒక నాయకుడిగా కాకుండా ఒక ఉద్యమంగా చూస్తాం. ఆయన త్యాగాన్ని నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 35వ డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ రాజ్, 37వ డివిజన్ నాయకులు పోలిశెట్టి శివ 38వ డివిజన్ అధ్యక్షులు లీలా కరుణాకర్, 40వ డివిజన్ నాయకులు శ్యాంసుందర్, 41వ డివిజన్ అధ్యక్షులు కూరాకుల సురేష్, ఆదిత్య రెడ్డి, 42వ డివిజన్ నాయకులు పసుపులేటి కృష్ణ, అర్జ మార్కండేయులు, సుధ బత్తుల సూరిబాబు, ఎండి ఆయాజ్, తిరుమరెడ్డి గణేష్, ఎస్ కే అలీ, మండల రఘు, అల్లా భక్షు, వెంకటేష్, నాని, మండల దుర్గారావు, పైడి సూరిబాబు, 43వ డివిజన్ నాయకులు తులసి మురళి, దొండ సురేష్, దాసి రామ్మోహన్, దొండ పాటి మూర్తి, కానాల వినోద్, 44 డివిజన్ నాయకులు నామన కార్తీక్, సమర్ల నాగ సాయి, లక్ష్మి నారాయణ 45వ డివిజన్ నాయకులు భావిశెట్టి శ్రీను, సునీలు, సురేంద్ర, జ్యోతి 46వ డివిజన్ నాయకులు బాదర్ల శివ, పోకల నాగబాబు, లింగి పిల్లి జగదీష్, మరుపిల్ల గురునాథ్, 47వ డివిజన్ నాయకులు వేంపల్లి గౌరీ శంకర్, మైసూర్ దుర్గారావు, బాలసుబ్రమణ్యం, శ్రీకాళ, 48వ డివిజన్ నాయకులు వేవినా నాగరాజు, దిండి నాని, ఆవుల ఆనంద్, దుక్క సాంబశివరావు, దాసిన జగదీష్, నొచర్ల కళ్యాణ్, దుక్క దుర్గారావు, అనూష, 49 డివిజన్ నాయకులు బండి శ్రీను, 51వ డివిజన్ నాయకులు నాగోతి సాయి, 52 వ డివిజన్ నాయకులు గురువు మదన్ 54వ డివిజన్ నాయకులు రవితేజ, ఆంధ్ర జోన్ కో కన్వీనర్ కేఎస్ఎన్ మూర్తి, కార్పొరేటర్లు మహదేవ అప్పాజీ, మరుపిళ్ళా రాజేష్, అత్తులూరి పెద్దబాబు, నగర అధికార ప్రతినిధి ముద్దన స్టాలిన్ శంకర్, నగర కార్యదర్శి గన్ను శంకర్, కృష్ణాజిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజా నాయుడు, పశ్చిమ నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ మంతాపురం రాజేష్, 42వ డివిజన్ టిడిపి నాయకులు, పత్తి నాగేశ్వరావు యేదుపాటి రామయ్య,శివాజీ ముదిరాజ్,ముదిగొండ శివ పెద్ది సతీష్, కరిముల్లా, సతీష్ కూనపురెడ్డి నాగభూషణం, బీజేపీ నాయకులు కొణిజెటి నాగేశ్వరావు, జన సైనికులు దుర్గారావు, రాము, మురళి, పిడుగు రాజు, సాయి, రాకేష్, మహేష్ రెడ్డి, షేక్ అసిఫ్, షేక్ రహిమాన్, ఇందుగుల సత్తి బాబు, రామకృష్ణ, మూర్తి రాజు, కృష్ణ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ విద్యార్థులకు నైపుణ్యంగల శిక్షణ అందించండి

● భవిష్యత్తులో ఐటీఐ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు ● ఐటీఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ● త్వరలో జిల్లాలో మరో ఐటీఐ ఏర్పాటుకు చర్యలు ● ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన జిల్లాల్లో ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని.. ఐటీఐ ఉద్యోగులు, సిబ్బంది సమర్థవంతమైన సేవలందించడం ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీఐ మరియు డి ఎల్ టి సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీలో గల శుభలగ్న వేదిక ఫంక్షన్ హాల్ లో సంఘ అధ్యక్షులు పుట్టగుంట రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 84 ఐటీఐ, డీఎల్‌టీసీలలో వేలాది మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. 700 మందికిపైగా అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఐటీఐ కళాశాలల్లో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగావకాశం పొందేలా నైపుణ్యంగల శిక్షణను అందించాల్సిన అవసరముందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక పరిశ్రమలను ప్రోత్సహించనున్న నేపథ్యంలో ఉద్యోగావకాశాలు మెండుగా లభించే అవకాశముందన్నారు. విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణ అందించడంలో కళాశాలల మధ్య పోటీతత్వం పెరగాలని.. అప్పుడే నైపుణ్యవంతులైన విద్యార్థులను జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అందించగలుగుతామన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగుల మధ్య స్నేహపూర్వకమయిన వాతావరణం నెలకొందని..ఈ పరిస్థితుల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి అన్ని విధాలా న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని.. దశల వారీగా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్నారు. ఐటీఐ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. త్వరలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తిరువూరులో ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యారంగంలో ఐటీఐలకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని.. వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్‌జీవో అసోసియేషన్ అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నూతన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడం జరిగిందని.. ఉద్యోగుల మనోభావాలు, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టేలా తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాన్ని ఉద్యోగులు కోరేది డిమాండ్లు పరిష్కరించమని కాదని.. ప్రభుత్వం వద్ద దాచుకున్న ఉద్యోగుల సొమ్మును చెల్లించమని మాత్రమే అడుగుతున్నామన్నారు. అదేవిధంగా కరవు భత్యం అనేది ధరల స్థిరీకరణబట్టి ప్రభుత్వాలు చెల్లించాల్సి ఉంటుందని.. సకాలంలో ప్రభుత్వం డీఏ చెల్లించాల్సి ఉంటుందని.. ఇప్పటికి నాలుగు విడతల డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని కనీసం రెండు డీఏలు అయినా ప్రభుత్వం ప్రకటించి ఉద్యోగులను ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారని.. ఆ సమావేశంలో ఉద్యోగుల డిమాండ్లతో పాటు ఐటీఐ ఉద్యోగులకు సంబంధించి పదోన్నతులు, కాంట్రాక్టు ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితి 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం, జోన్ 1, జోన్ 2లో కొత్త ఐటీఐ కళాశాలలు నెలకొల్పాలని, ఉద్యోగుల మెడికల్ పెండింగ్ బిల్స్ చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఏటీవో పోస్టులను భర్తీ చేయాలని, ప్రాక్టికల్ మెటీరియల్‌కు బడ్జెట్ కేటాయించాలని, ఐటీఐ సూపరింటెండెంట్, ఎంప్లాయ్‌మెంట్ జేఈవో పోస్టుల్లో నెలకొన్న అసమానతలను తొలగించాలన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం ఇటీవల జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన ఎ.విద్యాసాగర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన డీవీ రమణలను .. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ జాయింట్ డైరెక్టర్ జి.బాలసుబ్రహ్మణ్యం, ఏపీ గవర్నమెంట్ ఐటీఐ, డీఎల్‌టీసీ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె.రత్నరాజు, కోశాధికారి కేఎస్ శ్రీనివాసరావు, ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు డీఎస్ఎన్ రెడ్డి, వీవీ ప్రసాద్, పి.రమేష్, సిటీ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, రాష్ట్రంలోని వివిధ ఐటీఐ కళాశాలలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిబిఏ ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి, కొణిజేటి, వంగవీటి రంగా ల జన్మదిన వేడుక







**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** శ్రీ అల్లూరి సీతారామరాజు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగ మరియు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకను ది బెజవాడ బార్ అసోసియేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి రంగా అనుచరులు ఆత్మీయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా మాట్లాడుతూ రంగా కి విద్యాపట్ల ఉన్న మక్కువ కారణంగా సప్తగిరి కళాశాల ద్వారా విద్యను అందించారని ఆ కాలేజీ నుంచే ఎక్కువ మంది విద్యార్థులు న్యాయవాదిగా కొనసాగుతున్నారని మరియు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి నీ కూడా పురస్కరించి మాట్లాడుతూ రోశయ్య కి బెజవాడ బార్ అంటే ఎక్కువ మక్కువ అని బెజవాడ బార్ రాజకీయచైతన్యం కలిగిన బార్ అసోసియేషన్ అని గతంలో రోశయ్య ప్రశంసించారని మరియు అల్లూరి సీతారామరాజు గారి మన్యం పోరాటమే స్వాతంత్ర పోరాటానికి స్ఫూర్తి అని ఈ సందర్భం గా మాజీ అధ్యక్షులు చోడిశెట్టి మన్మథరావు మాట్లాడుతూ రంగా న్యాయవాదులను ప్రోత్సహించేవారు అని చదువంటే ఆయనకు చాలా ఇష్టం అని చెప్పారు. ప్రముఖ న్యాయవాది పిల్లా రావి గారు మాట్లాడుతూ మోహనరంగా చాలా చిన్న వయస్సులోనే ప్రముఖ ప్రజానాయకులు గా కొనియాడబడుతున్నారు అని చెప్పారు. సీనియర్ న్యాయవాది, మాజీ కార్పొరేటర్ కునుకు రాజశేఖర్ మాట్లాడుతూ మోహన రంగా బడు గు బలహీన వర్గాలను ఆదుకొని వారికి అండగా నిలిచారు అని కొనియాడారు. శ్రీ అల్లూరి సీతారామరాజు అవార్డు గ్రహీత వేముల హాజరతయ్య గుప్తా శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా న్యాయవాదులను స్వతంత్ర సమర ఉద్యమ స్ఫూర్తి గురించి వందేమాతర నినాదాలతో ప్రసంగించారు. ఈ సందర్భంగా రంగ గారి సీనియర్ న్యాయవాది కాంగ్రెస్ నాయకులు గురునాథం గారు కూడా మోహన్ రంగా ని గుర్తు చేసుకొంటూ ఆయనతో ఉన్న సన్నిహిత్యాన్ని అందరికీ విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతుల్లో సీనియర్ న్యాయవాదులు చోడిశెట్టి కమలాకరరావు మరియు సప్తగిరి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, న్యాయవాది భోగిరెడ్డి శశిభూషణ్ ప్రసంగిస్తూ చైతన్యరథం సినిమాలో తను పాత్ర రంగా గారి సాన్నిహిత్యం గురించి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఆర్గనైజర్ గా పుప్పాల శ్రీనివాసరావు , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె వి రంగారావు గారు, గవర్నింగ్ బాడీ మరియు పి వి సువర్ణరాజు తదితర సీనియర్ జూనియర్ తదితర న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి బెజవాడ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిల్లా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

## నాటుసారా నిర్మూలనతో సమాజానికి నవోదయం

● ప్రత్యేక సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించండి ● గంజాయి వంటి మాదకద్రవ్యాలపైనా ఉక్కుపాదం మోపండి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, జూలై 4 (వార్తాప్రభ) :** ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటుసారాను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందని.. ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యేక సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి సమష్టి కృషితో నాటుసారా రహిత జిల్లా, రాష్ట్రం కోసం తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. నవోదంయ 2.0 ద్వారా చేపడుతున్న జన జాగృతి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ నవోదయం సత్ఫలితాలు ఇచ్చిందని, ఇదే స్ఫూర్తితో నవోదయం 2.0ను ప్రారంభించడం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా భాగస్వామ్యంతో కృషిచేయాలని సూచించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలు కూడా క్రియాశీలంగా పనిచేస్తున్నాయని.. ఈ కమిటీల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిపించాలని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా ఎ.కొండూరు, విస్సన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని 26 గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈగెల్ భాగస్వామ్యంతో గంజాయి వంటి మాదకద్రవ్యాలపైనా ఉక్కుపాదం మోపాలని.. ఎక్కడైనా వీటి ఆనవాళ్లు కనిపిస్తే 14405 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయొచ్చన్నారు. నాటుసారా, మాదక ద్రవ్యాలు వంటి వాటివల్ల కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమవుతాయనే దానిపై అవగాహన కల్పించాలని.. ప్రతి విద్యా సంస్థలో ఈగెల్ క్లబ్స్ క్రియాశీలంగా పనిచేసేలా సమన్వయ శాఖలతో కలిసి పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆర్‌వీ రామశివ, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు ఆర్‌బీ పెద్దిరాజు, జె.రమేష్, ఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీవీఎస్ఎన్ వర్మ, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎంజె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ పి లకు ట్యాబులు అందించిన ఎం ఎల్ ఎ కృష్ణప్రసాద్



**పెడన,జూలై 4 (వార్తాప్రభ) :** స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కాగిత కష్టప్రసాద్ చేతుల మీదుగా మెప్మా డిపార్ట్మెంట్లో పనిచేయుచున్న ఆర్పీలకు ట్యాబులు శుక్రవారం అందించారు అర్హత ఉండి ఆన్లైన్లో నేమ్ నమోదు కాబడిన మొత్తం 22 మంది ఆర్పీలకు ట్యాబులు పంపిణీ చేయడం జరిగినది. ఒక్కొక్క ట్యాబు ఖరీదు 25 వేలు రూపాయలు ట్యాబు పౌచు చార్జర్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెప్మా సీఎమ్ ఎమ్ ఆనంద్ బాబు సిఓ లు డేటా ఎంట్రీ ఆపరేటర్ సమాఖ్య ఆర్పీలు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## పీ-4 ఆచరణాత్మక అమలుకు శ్రద్ధ చూపాలి

● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.

● నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ప్రారంభం.




**అవనిగడ్డ,జూలై 4 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పరిస్థితికి అనుగుణంగా పీ-4 కార్యక్రమం ఆచరణాత్మక అమలుకు అధికారులు శ్రద్ధ వహించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి వందేళ్లు పూర్తి కానున్న సందర్భంగా విజన్-2047 లక్ష్యంతో వికసిత భారతదేశంగా దేశం అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న లక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రాన్ని వెల్దీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా లక్ష్య సాధనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పీ-4 ప్రోగ్రామ్ ద్వారా నియోజకవర్గంలో అట్టడుగున ఉన్న తొమ్మిది వేల కుటుంబాలను ఆదుకోవాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గతంలో సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం నియోజకవర్గంలో 40 గ్రామాలను సంపూర్ణ అక్షరాస్యత గ్రామాలుగా తీర్చిదిద్దటమే కాకుండా, కోడూరు మండలాన్ని రాష్ట్రంలోనే మొదటి సంపూర్ణ అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్ది చంద్రబాబు ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. పీ-4 కార్యక్రమం కూడా నియోజకవర్గ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళికతో అమలు చేద్దామని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ప్రాధాన్యత, పీ-4 ప్రోగ్రామ్ అమలు ఆవశ్యకత వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీపీలు తుంగల సుమతి, కోట విజయ రాధిక, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎంపీడీఓలు మరియాదేవి, జీ.సుధాప్రవీణ్, ఆరు మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంగినేనిపాలెం జెడ్పి హైస్కూల్ లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**జి.కొండూరు,జూలై 4 (వార్తాప్రభ) :** మండలంలోని గంగినేనిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలను వేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు వి.నారాయణరావు మాట్లాడుతూ మంచి పోరాట పటిమ కలిగిన అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి గుండెల్లో వణుకు పుట్టించిన నేత అని నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కార్యదర్శి డాక్టర్ పి.నాగరాజు ఉపాధ్యాయులు కమలకుమారి, అమీర్ భాషా, జాన్ బాషా, సునీత,మాధవరావు రమ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరు సొసైటీలో అంతర్జాతీయ సహకార సంవత్సరం




**పెడన,జూలై 4 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని నందమూరు సహకార సంఘంలో శుక్రవారం నాడు అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని నిర్వహించారు. సహకార చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా సంఘాలను తీర్చిదిద్దాలని జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ నిర్దేశించిన కార్యాచరణలో భాగంగా ఏర్పాటు అయినా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సహకార గుర్తింపు పునరుద్ధరణ సహాయక విధానాలను ప్రారంభించడం బలమైన నాయకత్వాన్ని అభివృద్ధి పరచడం స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం నాలుగు మూల స్తంభాలుగా సహకార ప్రణాళిక రూపు దిద్దుకుంటుందని డి సి ఓ అన్నారు. సభకు అధ్యక్షత వహించిన బందరు సబ్ డివిజన్ సహకార అధికారి రాము మాట్లాడుతూ సహకార సంఘాలలో కంప్యూటరీకరణ పరిణామాలు ఫలితాలు గురించి వివరించారు.ఏపీ రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి భజరంగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం నేపథ్యం గురించి వివరించారు అలాగే ఈనెల ఒకటి నుంచి ఆరో తేదీ వరకు జరుగుతున్న సాకార వారోత్సవాలు గురించి కూడా తెలిపారు. పాలకవర్గ మహాజన సభల నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ సిబ్బంది భరత్ సంఘం ముఖ్య కార్య నిర్వహణాధికారి రామ్మోహన్ రావు యార్లగడ్డ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి పోరాట పటిమ స్ఫూర్తిదాయకం..

- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ,జూలై 4 (వార్తాప్రభ) :** రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు పోరాట పటిమ నేటి తరానికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటీషు పాలనలో తెల్ల దొరలు గిరిజనుల శరీరకంగా మానసికంగా హింసిస్తూ వారి శ్రమను, అటవి సంపదను దోచుకుని అటవిక పరిపాలన సాగిస్తున్న నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు ప్రాణాలను సైత్యం పణంగా పెట్టి బ్రిటీషు అధికారులకు ఎదురునిలిచి పోరాడిన తీరును నేటి తరం స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. మన్యం ప్రజలలో చ్కెతన్యం, తీసుకువచ్చి స్వేచ్ఛావాయువులు పీల్చుకునేలా బ్రిటీషు వారిపై ఆయన చేసిన పోరాటం, త్యాగం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి మార్గంలో పైనిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామ రాజు ప్రజల్లో చ్కెతన్యం నింపి, వారికి ధ్కెర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. ఇతను జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్. శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ సిహెచ్ .దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిణి డి.ఎంఎఫ్ విజయకుమారి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్. వి. మోహన్‌రావు, డివిజనల్ పిఆర్‌వో కె. రవి కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం-డా.కె.అప్పారావు

-యల్.బి.ఆర్.సి.ఈ లో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**మైలవరం,జూలై 4 (వార్తాప్రభ) :** అల్లూరి సీతారామరాజు పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు.కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్.యూనిట్)ఆధ్వర్యంలో సీతారామరాజు 128వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారామరాజు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని బ్రిటీష్ వారి నుంచి భారతదేశానికి విముక్తి కలగాలంటే శాంతి, అహింస మార్గాలే కాదు సాయుధ పోరాటం కూడా చేయాలని అప్పుడే మనకు స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. ఆంగ్లేయుల చెర నుంచి భారతదేశాన్ని సైనికరీతిన పోరాడి స్వాతంత్ర్యం సంపాదించాలనే ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీన్స్, వివిధ విభాగాధిపతులు, యన్.యస్.యస్. ప్రోగ్రాం అసిస్టెంట్ ఆఫీసర్ ఎస్ .ఉమామహేశ్వర రెడ్డి, ఎన్.సి.సి కో ఆర్డినేటర్ ఆర్.పవిత్ర పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు కు ఘన నివాళి



**కాకినాడ రూరల్,జూలై 4 (వార్తాప్రభ) :** గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ లో గల విగ్రహం వద్ద నిర్వహించిన స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామ రాజు 178వ జయంతి వేడుకల్లో పాల్గొని సీతారారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,జనసేన నాయకులు మాదారపు తాతాజీ,పాంద్రంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు రాజ మాతృమూర్తి మృతి



**మచిలీపట్నం,జూలై 4 (వార్తాప్రభ) :** మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర శిష్టి కర్ణలు సాధికార సమితి కన్వీనర్, పెనమలూరు నియోజవర్గ అబ్జర్వర్ హక్కు మంత్రి రాజా మాతృమూర్తి లక్ష్మీ గురువారం రాత్రి స్వల్ప అస్వస్థతతో మృతి చెందారు. ఆమె హౌసింగ్ బోర్డ్ కాలనీ స్వగృహం నందు భర్త , కుమారుడు ,కోడలు, మనవడు మనవరాలు దగ్గరే ఉన్నారు. రాజా మాతృమూర్తి లక్ష్మీ మృతి చెందిన వార్త వినగానే శుక్రవారం ఆమె భౌతిక కాయాన్ని సందర్శించడానికి వేలాదిమంది వచ్చారు. లక్ష్మీ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు రాజ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188